నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 17 ఆగస్టు 2024 | పేజీలు 8

## ఉప రాష్ట్రపతి, గవర్నర్ పర్యటనకు.. పకడ్బందీ భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉప రాష్ట్రపతి, గవర్నర్‌లు పర్యటించనున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేసినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. శుక్రవారం అయన పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో పోలీసు అధికారులు, సిబ్బందికి పూర్తిస్థాయి బందోబస్త్ బ్రీఫింగ్ నిర్వహించారు. వీవీఐపీ కాన్వాయ్‌లు, కంటిన్‌జెంట్ ప్లాన్‌తోపాటు బందోబస్త్ కూర్పు చేసి, ప్రధానంగా ట్రాఫిక్ కాంపోనెంట్‌తో పాటు అన్ని సెక్టార్‌లు, రూట్ బందోబస్త్‌లు పటిష్టం చేయడం జరిగిందన్నారు. కల్వర్ట్ చెకింగ్, బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్ఓపీ, కూంబింగ్‌లు క్షుణ్ణంగా నిర్వహించాలని, వ్యతిరేక దిశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని, వీవీఐపీలు బస చేసే ప్రదేశాలను -మిగతా 2లో

## త్వరలో 'వేస్ట్ టూ ఎనర్జి ప్లాంట్' ఏర్పాటు




- కుక్కలకు వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- పశువులను గోశాలకు తరలించేలా చర్యలు
- సులభతరంగా జనన మరణ ధృవీకరణ పత్రాల జారీ
- డీవియేషన్స్ లేకుండా ఇల్లు కట్టుకోండి.. లేకుంటే డమాలీషే
- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాలతో సమీక్ష

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో త్వరలోనే 'వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్'ని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నగరాభివృద్ధికి నగరపాలక సంస్థలోని అన్ని విభాగాలు సమన్వయంగా కృషి చేయాలని ఆయన సూచించారు. కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ నిర్వహణలో కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాలతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగంతో జరిగిన సమీక్షలో నగరవ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణ జరుగుతున్న విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా మంత్రికి వివరించారు. పారిశుధ్య విభాగంలోని అధికారులు, సిబ్బంది విధివిధానాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శానిటేషన్ లిక్విడ్ వేస్ట్.. శాలీడ్ వేస్ట్.. టౌన్ ప్లానింగ్‌పై రివ్యూ మీటింగ్ జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ రివ్యూలో డాగ్స్, మంకీస్, పిక్స్, క్యాటిల్స్ వీటిపైన కూడా రివ్యూ చేశామన్నారు. కుక్కలకు వ్యాక్సినేషన్ చేస్తున్నారని, అన్నింటికి చేయడానికి సుమారు సంవత్సరం పడుతుందని కమిషనర్ తన దృష్టికి తీసుకు వచ్చారని చెప్పారు. వీటిని వీలైనంత త్వరగా -మిగతా 2లో



రోడ్డుకు దూరంగా, పొలాల్లో నివాసాలు ఏర్పరుచుకున్న గిరిజనులు (యానాదులు) ప్రభుత్వ నిర్లక్ష్యంతో తాటాకు పూరి గుడిసెలకే పరిమితమై నివాసాలుంటూ దుర్భర పరిస్థితితో కొనసాగుతున్న వైనమిది.

## గిరిజనుల అవస్థలు తీరేనా !?


- నిధులు వచ్చేనా.. నిర్మాణాలు సాగేనా ?
- గుడిసెవాసం తొలిగేనా !



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అశ్వనీపురం సమీపంలోని పొలాల మధ్య జీవనం సాగిస్తున్న గిరిజనులు పలువురు దశాబ్ధకాలంగా పక్కా గృహాలకు నోచుకోవడం లేదు. గతంలో పొలాల మధ్య తాటాకు పూరిగుడిసెలు నిర్మించుకున్న ఆ గిరిజనుల్లో 12 మందికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరు చేయడంతో నిర్మించుకున్నారు. మిగతా 15మందికి పదేళ్ళ క్రితం పక్కా గృహాలు మంజూరు కాగా, ఆ గిరిజనులు ఉన్న ఇళ్ళను తొలగించి పక్కా గృహాల నిర్మాణాలు ప్రారంభించి ఆ పక్కనే పూరి గుడిసెలు నిర్మించుకొని నివాసాలు ఉండసాగారు. తీరా చూస్తే.. వారికి బిల్లులు మంజూరు కాలేదు. దాంతో ఇళ్ళ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. మరో 10 మందికి పక్కాగృహాలు అవసరమై ఉన్నాయి. ఇక ఆ విషయం గురించి ఎందరికి మొరపెట్టుకున్నా.. ఎవరూ పట్టించుకోనందున వారికి స్వంతంగా ఇళ్ళు నిర్మించుకునే స్థోమత లేక కూలీనాలీ పనుల ద్వారా జీవనం సాగిస్తూ, తాటాకు పూరి గుడిసెల నివాసాలకే పరిమితమయ్యారు. గిరిజనులకు ఎన్నెన్నో పథకాలు అంటున్న ప్రభుత్వాలు వారు అనాదిగా రహదారులు, సైడుకాలువలు, తాగునీటి వసతి లేకుండా నానా అవస్థలు పడుతుండగా, ఏడాదిన్నర క్రితం సిమెంటు రోడ్లు నిర్మించారు. తాగునీరు అందిస్తున్నారు. సైడుకాలువలు మాత్రం నిర్మించలేదు. కాగా రెండు కుటుంబాల వారు పక్కా గృహ నిర్మాణ పనులు నిలిచిపోగా, పక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటుండగా.. మూడేళ్ళ క్రితం ఆ గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సాయం అందించకపోగా, కనీసం వారికైనా పక్కా గృహాలు మంజూరు చేయలేదని వారు ఆవేదనతో తెలిపారు. తమకు గతంలో నిలిచిపోయిన గృహాల బిల్లులు చెల్లించి వాటిని పూర్తి చేసుకునే అవకాశం కల్పించాలని, ఇంకా అవసరమైన వారికి పక్కా గృహాలు మంజూరు చేయాలని, పదే పదే ఏళ్ళ తరబడి విలేకరులకు విన్నవించినా.. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు మొరపెట్టుకుంటున్నా, ఏమాత్రం ఫలితం లేకపోతుందని వారు తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన -మిగతా 2లో

## దివంగత ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి




ప్రతి పేదవానికి కూడు, గుడ్డ, నీడ అందించాలనే దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునఃప్రతిష్ట చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వంద అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. - నెల్లూరు, మేజర్‌న్యూస్ :



## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు నెల్లూరుకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులకు ఘన స్వాగతం లభించింది. విజయవాడ నుంచి రైలులో బయలుదేరిన గవర్నర్ దంపతులు శుక్రవారం రాత్రి నెల్లూరు చేరుకున్నారు. నెల్లూరు రైల్వే స్టేషన్‌లో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ గవర్నర్ దంపతులకు స్వాగతం పలికారు. శనివారం ఉదయం వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకల్లో గవర్నర్ దంపతులు పాల్గొంటారు. గవర్నర్ దంపతులకు స్వాగతం పలికిన వారిలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, ఆర్డిఓ మలోల తదితరులు ఉన్నారు.

## నిరంతరం అన్నా క్యాంటీన్లు కొనసాగిస్తాం

### మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ




నిరుపేదలకి రూ.15లకే మూడు పూటలా కడుపు నిండా నాణ్యమైన భోజనం పెట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను నిరంతరం కొనసాగిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. 8లో

# దివంగత ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం



నెల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రతి పేదవానికి కూడు, గుడ్డ, నీడ అందించాలనే దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునఃప్రతిష్ట చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వంద అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు నగరం 48వ డివిజన్లో పాత మున్సిపల్ కార్యాలయ సెంటర్ వద్ద అన్నా క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌తో కలసి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం అక్కడే మంత్రి, కలెక్టర్ అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవానికి మూడు పూటలా పట్టెడన్నంతో కడుపు నింపాలనే ఆలోచనతో అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించామని, సెప్టెంబర్ 1 నాటికి మిగిలిన వాటిని పూర్తి చేసి మొత్తం 203 అన్నా క్యాంటీన్లను శాశ్వతంగా కొనసాగిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ ఎన్టీఆర్ ఆశయ సాధనను పునఃప్రతిష్ట చేస్తూ.. ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరిన మొదటిరోజు చేసిన ఐదు సంతకాలలో భాగంగా అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించామన్నారు. నెల్లూరు నగరంలో 7 అన్నా క్యాం టీన్లు, జిల్లాలోని మరో మూడింటితో కలిపి మొత్తం 10 అన్నా క్యాంటీన్ కేంద్రా లు సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభమయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్నా క్యాంటీన్లను పేద వర్గాలు, కార్మికులకు మూడు పూటలా కేవలం రూ.15లకే కడుపు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. హరేకృష్ణ చారిటబుల్ సంస్థ, అక్షయ పాత్రతో కలసి మంచి రుచికరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తామ న్నారు. ప్రతిరోజు 300 నుండి 500 మందికి ఆహారాన్ని అందించే ఏర్పాట్లు చేశామన్నారు. వివిధ కేంద్రాల్లో కొన్ని రోజులపాటు రోజువారి ఆహారం తీసుకునే వారి సంఖ్యను పరిశీలించి, తదనుగుణంగా ప్రతి ఒక్కరికీ ఆహారం అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో ఒకటైన అన్నా క్యాంటీన్‌లను జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. పేదలకు రూ.5లకే అల్పాహారం, రుచికరమైన భోజనం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్లలోని ఆహారం శుచి శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన వంటశాలల్లో తయారు చేయించే ఏర్పాట్లు చేశామన్నారు. రుచికి, శుచికి ప్రాధాన్యతనిస్తూ.. మంచి పౌష్టికా హారాన్ని పేదలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రయ్య, అశేష ప్రజలు పాల్గొన్నారు.

# త్వరలో 'వేస్ట్ టూ ఎనర్జి ప్లాంట్' ఏర్పాటు : మంత్రి నారాయణ



(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించామన్నారు. రోజుకి పది కాకుండా.. వాటి సంఖ్య పెంచి త్వరితగతి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూర్యతేజకి చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా నగరంలో పలు ప్రాంతాల్లో పశువులు రోడ్లపై ఉండడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. గోశాలలో సుమారు వంద పశువులు పెట్టకునేందుకు వెసులుబాటు ఉందన్నారు. అయితే సిటీలో 500 పశువుల్ని పంపించాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో వాటిని అక్కడ పెడితే.. మధ్యలో వాటిని వదిలేయడం వల్ల అవన్నీ రోడ్లపై వచ్చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించామన్నారు. అదేవిధంగా కోతుల వల్ల ఇబ్బంది వస్తోందన్నారు. వాటిని పట్టే వాళ్లు కూడా ఉన్నారని, వారితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మేజర్‌గా మనకు డాగ్స్, క్యాటిల్స్ సమస్య ఉందన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో చిన్నపాటి సమస్యలను పరిష్కరించి, పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ విధానాన్ని మాత్రమే పాటించాలని ఆదేశించాం. చెత్త తరలింపు ప్రక్రియ, డ్రైను కాలువల పూడికతీత పనులు, వీధి లైట్లు వెలిగేలా చర్యలు, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం వంటి పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు వివిధ అభివృద్ధి చెందిన దేశాల్లో వినియోగిస్తున్న ఆధునిక యంత్రాలను నగరంలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రధానంగా శాలిడ్ వేస్ట్‌పై చైనా, జపాన్, సింగపూరు.. ఇలా అనేక దేశాల్లో స్టడీ చేశానన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్స్‌ని ఏర్పాటు చేస్తారని, ఆ వేస్ట్ అంతా తీసుకెళ్లి దాంట్లో వేస్తే.. అందులో నుంచి విద్యుత్ వస్తుందన్నారు. 2014 నుంచి 2019లో ప్రతి జిల్లాలో ఒకటి పెడుతామని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు. వాటికి టెండర్లు కూడా పిలిచామని గుర్తు చేశారు. అభివృద్ధి చెందిన విశాఖపట్నం, విజయవాడ కార్పొరేషన్‌లు అవలంభిస్తున్న విధానాలను నెల్లూరు నగరంలో అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని, నగరాభివృద్ధికి కావాల్సిన నూతన సౌకర్యాలను కల్పించేందుకు వివరాలను సేకరించాలని అధికారులకు మంత్రి సూచించారు. 2019కు ముందు.. ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్‌లు ఇచ్చామని, అయితే 319 ఎల్ఆర్ఎస్ పెండింగ్, 137 బీఎస్ఆర్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిపై కూడా అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొత్త కొత్త లేఅవుట్ వేశారని, ఖచ్చితంగా లేఅవుట్‌లలో ఓపెన్ ప్లేస్ వదలాలని తెలిపారు. మార్ట్ గేజ్ రిలీజ్, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎవరైతే ఉన్నారో వారందరూ వచ్చి వీటిని పూర్తి చేసుకోవాలని కోరారు. లేదంటే వచ్చే వారంలో తాను వస్తానని, మార్ట్ గేజ్ రిలీజ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాటన్నింటిని పరిష్కరిస్తామని చెప్పారు. అయితే దీనికోసం సచివాలయాల్లో 137 మంది నెల్లూరులో ఉన్నారన్నారు. ఈరోజు వారందరిని కూడా పిలవడం జరిగిందన్నారు. సచివాలయంలో శానిటేషన్ మేయింటింగ్ చేసే వాళ్లని పిలిచామని, అలాగే టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 137 మందిని కూడా పిలవడం జరిగిందన్నారు. వారందరికి ఒక క్లారిటీ ఇచ్చానని చెప్పారు. ఈ రోజు నుంచి రాష్ట్రంలో అన్నీ మున్సిపాలిటీలలో కట్టడాల్లో డివేషన్ ఉంటే.. పగులగొట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశంతో.. పది రాష్ట్రాలకి తమ టౌన్ ప్లానింగ్ వారిని పంపించడం జరిగిందన్నారు. వాళ్ల బిల్డింగ్ అప్రూవల్స్ ఎలా ఉన్నాయి ? రూల్స్ ఎలా ఉన్నాయి ? లేఅవుట్ రూల్స్ ఎలా ఉన్నాయి ? అని స్టడీ చేయమని చెప్పడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోపల వారు తనకు ఆ నివేదికలను అందచేస్తారన్నారు. ప్రజలకు సులువైన సేవలు అందించేందుకు భారతదేశంలోనే.. ఆంధ్ర రాష్ట్రంలో ఆన్‌లైన్ సిస్టమ్ తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఆ తరువాతే అనేక రాష్ట్రాలు చేశాయన్నారు. ఇంకా సేవల్ని ఇంకా సులభతరం చేసేందుకు కొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్వో ప్రసాద్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతి, గవర్నర్ పర్యటనకు..

# పకడ్బందీ భద్రత ఏర్పాట్లు



(మొదటి పేజీ తరువాయి)

వంద శాతం స్టైరైల్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అందరు అప్రమత్తంగా ఉండి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి బందోబస్తును కొత్తగా చేస్తున్నామనే ఉద్దేశంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రాపర్ యునిఫారం, ఖచ్చితంగా ఐడీ కార్డులు ధరించాలన్నారు. అందరు సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్‌పోర్ట్‌లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరుగా ఉండాలన్నారు. ఎవరైనా గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన కూడలిలలో బ్యారికేట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఉప రాష్ట్రపతి, గవర్నర్లు సందర్శించనున్న అన్ని ప్రదేశాలను బ్రీఫింగ్ అనంతరం కాన్వాయి ట్రయిల్ రన్ నిర్వహించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్, కెవిఆర్ జంక్షన్ నుండి అయ్యప్ప గుడి వరకు ఉన్న జీఎన్‌టీ రోడ్డుపై శనివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల మధ్యలో 15 నిముషాల పాటు, మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల మధ్యలో 15 నిముషాల పాటు వాహనాలను నిలపాలని, ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ముందుగా తెలియజేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాలలో వాహనాలను నిలుపుదల చేస్తామని, ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని, పోలీసు వారికి సహకరించాలని వాహాదారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ ఎస్పీ (క్రైం) ప్రసాద్, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) శ్రీనివాస రావు, ఎస్పీ, టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్, డాగ్ స్క్వాడ్స్, బీడీ టీమ్స్, స్పెషల్ పార్టీ, హోంగార్డ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల అవస్థలు తీరేనా !?



అశ్వనీపురం గిరిజనకాలనీకి వెళ్ళే రహదారి దుస్థితి



నిలిచిపోయిన ఇంట్లో మరుగుదొడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా..! అని పలువురు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని, అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239 గృహాలు పూర్తి కాగా, 3815 గృహాలు వివిధ దశల్లో ఉండేవి. 9242 మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిధ కారణాలతో మూడేళ్ళ తరువాత గృహ నిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150 గృహాల నిర్మాణాలు నిలిచిపోగా, దాదాపు 50 లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజన కాలనీలో 14 ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కనిపిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించ చలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేక పోతున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తి చేసిన పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు రూ. 3 కోట్ల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఆ బకాయిల గురించి ఎవరూ పట్టించుకోనందున ఇక హుళక్కే ! అని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రావడం, అభివృద్ధికి చిహ్నంగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందడం, రాష్ట్ర మంత్రివర్గంలో చోటు సాధించడంతో వారిలో ఆశలు పెరిగాయి. అదీగాక రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాలు ముమ్మరంగా చేపడతామని, బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెబుతుండడంతో వారిలో ఆశలు రేకెత్తాయి. ఇప్పటికైనా నానా అవస్థలు పడుతున్న అశ్వనీపురం గిరిజనుల గృహనిర్మాణ బిల్లులు చెల్లించాలని, లేదా కొత్త ఇళ్ళు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. తరచూ అధికారులు వచ్చి తమకు ఇళ్ళు మంజూరు గురించి వివరాలు నమోదుచేసుకుంటున్నారని, అయినా ఇంకా ఎలాంటి మంజూరులు లేవని వారు పేర్కొన్నారు. పాలకులు కానీ, ఉన్నతాధికా రులు కానీ స్పందించి ఆ గిరిజనుల తాటాకు గుడిసెల నివాసాలను తప్పించి పక్కా గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విశిష్ట సేవ పురస్కారంపై అభినందనలు




అనంతసాగరం, మేజర్‌న్యూస్ : అనంతసాగరం మండల పీహెచ్సీ పరిధిలో 108 వాహన డ్రైవర్‌గా పని చేస్తున్న నరసింహారెడ్డి విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. 18 సంవత్సరాలుగా వాహన డ్రైవర్‌గా పని చేస్తూ విధుల పట్ల అప్రమత్తంగా ఉన్న తీరుపై అతనికి అవార్డు లభించింది. జిల్లా వైద్యశాఖ అధికారి పెంచలయ్య చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. విషయంపై మండల వైద్య,ఆరోగ్య సిబ్బంది అతనికి అభినందనలు తెలిపారు.

# రోల్ మోడల్‌గా విద్యాశాఖ అధికారి జానకిరామ్

**సంగం, మేజర్‌న్యూస్ :** సంగం మండల విద్యాశాఖ అధికారి జానకిరామ్ సేవలను గుర్తిస్తూ జిల్లా మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదగా స్వతంత్ర దినోత్సవం నాడు ఉత్తమ అధికారిగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ.. మండల విద్యాశాఖ అధికారి జానకిరామ్ నిత్యం మండలంలోని ఉపాధ్యాయులకి, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఎటువంటి సలహాలు సూచనలు కావాలన్నా మరియు ఏదైనా సమస్య ఉన్న ఆయన దృష్టికి తీసుకొని వెళ్లగానే అది ఎంతటి పనినైనా చాకచక్యంగా పరిష్కరించి మండలంలోని విద్యావ్యవస్థని విజయవంతం చేయడంలో తన పట్టుదల గురించి ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే ఇంతటి ఘనత కలిగిన, ఒక మండల స్థాయిలో విద్యాశాఖ అధికారి ఎలా ఉండాలో రోల్ మోడల్‌గా ఈరోజు నిలవడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారిగా జానకిరామ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిత్యం మండలంలోని పాఠశాల మీద ఉపాధ్యాయుల హాజరు మీద, విద్యార్థుల హాజరు మీద నిత్యం సమీక్షిస్తూ విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా పర్యవేక్షిస్తూ తన మార్క్ చూపించడం జరిగింది. విధుల పట్ల



ఇంతటి బాధ్యత కలిగిన మండల విద్యాశాఖ అధికారి జానకిరామ్‌కి జిల్లా అధికారులు ఆయన యొక్క పనితనాన్ని గుర్తించి ఉత్తమ అధికారిగా అవార్డు అందించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ జానకిరామ్‌కి ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల్లో పీఎంపీల సేవలు అభినందనీయం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం, స్వర్ణభారత్ ట్రస్ట్ నందు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) ఆధ్వర్యంలో క్యాన్సర్ కారణాలు, పర్యావరణ కాలుష్యంపై అవగాహన కరపత్రాలను మాజీ ఉప

ముప్పవరపు వెంకయ్య నాయుడు

రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు పీఎంపీలు అందిస్తున్న ప్రాథమిక వైద్యసేవలు ఎంతో అభినందనీయమని, క్యాన్సర్ కారణాలు, పర్యావరణ కాలుష్యంపై అవగాహన కల్పించే దానికి ముందుకు వచ్చినందుకు వారిని అభినందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిహెచ్‌పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, వాకా వెంకటేశ్వర్లు రెడ్డి, దూడల సుధాకర్, ఉప్పలపాటి రామదాసు, నరసాపురం ప్రసాదు, జి.పెంచలయ్య, ఎ.శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ హత్యకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కోల్‌కటాలోని ఆర్‌జి కెఆర్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్‌పై దుండగులు అత్యాచారం చేసి హత్యగావించినందుకు వ్యతిరేకంగా ఆత్మకూరు మండలం మహిమలూరు పి.హెచ్.సిలో వైద్యాధికారిణి డాక్టర్ పి.నూషాకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారిణి, సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ అనూషాకుమారి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకోసం విధులు నిర్వహించే వైద్యులపై అత్యాచారాలు, హత్యలు అత్యంత దుర్మార్గమన్నారు. కోల్‌కటాలో జరిగిన అత్యాచారం, హత్య సంఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని



డాక్టర్ అనూషాకుమారి డిమాండ్ చేశారు. నిందితులకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లల జోలికి వెళ్లాలంటే భయపడాలా



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ చింతా రెడ్డిపాలెం లోని నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో కలకత్తాలోని ఆర్‌జికెఆర్ మెడికల్ కళాశాలలో ట్రైనింగ్ డాక్టర్ పై సామూహిక అత్యాచారం, హత్య దారుణమని నారాయణ మెడికల్ కళాశాల నుండి వడ్డీ పాలెం వరకు

- అప్పుడేలా ఇలాంటి ఘటనలు జరగవు
- ట్రైనింగ్ డాక్టర్ పై అత్యాచారం, హత్య దారుణం
- వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలి
- నారాయణ వైద్యులు డిమాండ్

వైద్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. కలకత్తాలో జరిగిన ఘటనపై నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన చట్టాలను తీసుకొచ్చి నిధితులను కఠినంగా శిక్షించి ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల వైద్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జీపువేలంలో పాల్గొనేవారు దరఖాస్తుచేయాలి : సీడీపీఓ పద్మావతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వంకు చెందిన అనంతసాగరం ఐసిడిఎస్ కార్యాలయంలో ఒక జీపు వేలంవేసేలా నిర్ణయించామని, ఆసక్తిగలవారు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపివో ఎం.పద్మావతమ్మ పేర్కొన్నారు. తమ కార్యాలయంలో ఏపి26-డి-4727నెంబర్ కలిగిన 1996 మోడల్‌గత ప్రభుత్వ జీపు వేలం వేయనున్నామన్నారు. ఈ వేలంలో పాల్గొనేందుకు ఆసక్తిగలవారు ఈనెల 20వ తేదీ నుండి 30వ తేదీలోగా దరఖాస్తులు చేయాలన్నారు. దరఖాస్తుదారులు 300రూపాయల డిడిని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లోసమగ్ర శిశుఅభివృద్ధి, సేవా పథకం అధికారిణి, అనంతసాగరం పేరుతో తీసి దరఖాస్తుకు జతచేయాలని పద్మావతమ్మ పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఆధార్‌కార్డు, బయోడేటా మరియు పూర్తిఅడ్రస్ ప్రూఫ్‌లు ఉండాలని సిడిపివో పేర్కొన్నారు. ఏదేని వివరాలకు అనంతసాగరంలోని తమ ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రతించాలని పద్మావతి పేర్కొన్నారు.

## హసనాపురంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని హసనాపురం గ్రామంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. గ్రామంలోని శ్రీ బాల చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక పూజా కార్యక్రమాలను పూజారి విజయ్ కుమార్ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా గాజులతో అలంకరించారు మహిళలు సామూహికంగా వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు పూజా కార్యక్రమాల అనంతరం ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బిజెపి సంతపేట మండల సమావేశం



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** భారతీయా జనతా పార్టీ సంతపేట మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం రంగనాయకులపేట గొల్లవీధి మహాలక్ష్మి టెంపుల్ దగ్గర52 వ డివిజన్ ఇంచార్జ్, 21బూత్ అధ్యక్షులు నారాయణ గృహం నందు జరిగింది. అజెండా సంతపేట మండలంలోని వివిధ సమస్యల గురించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి మండల కమిటీలు బూత్ కమిటీలు ఏర్పాటు గురించి పెద్దలు కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సంతపేట మండల ప్రెసిడెంట్ పెండేల భాస్కర్ ముఖ్య అతిథులుగా బీజేపీ నమామి గంగే కన్వీనర్ రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రబోలు రాజేష్, సంతపేట మండల ఇన్‌చార్జ్ చిలకా ప్రవీణ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు పైడావెంకటేశ్వర్లు, బజరంగ్ దళ్ నాయకులు చంద్రశేఖర్, సురేష్, కే.కృష్ణకే నవీన్ కుమార్, ఎన్ కోటేశ్వరరావు, డివి సుమన్, సిహెచ్ రమేష్ బాబు, బి.గణేష్, చంద్ర శేఖర్, 49, 50, 51, 52వ డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆపన్నులకు కృత్రిమ పరికరాల అమరిక ఉదాత్తమైన కార్యక్రమం

**భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఆపన్నులకు కృత్రిమ పరకాలను అందించటం ఓ ఉదాత్తమైన కార్యక్రమమని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. స్వర్ణభారత్ ట్రస్ట్-వెంకటాచలం, భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయసమితి, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైపూర్ ఫుట్ కృత్రిమ అవయవాల అమరిక శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వీల్ చైర్లు, వాకర్లు, క్రచెస్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, ట్రస్టీ అట్లూరి అశోక్, భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయసమితి కార్యదర్శి ఇంద్రకుమార్ జైన్, ప్రదీప్ జైన్ తదితరులు పాల్గొన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న పెద్దల మాటలను ఉటంకించిన శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, సంపదతోపాటు మన నైపుణ్యంలో కొంత భాగాన్ని కూడా సమాజం కోసం ప్రతి ఒక్కరూ కేటాయించాల్సిన అవసరం ఉందని, ఏదో ఒక రూపంలో సమాజసేవను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధితోనే యువత సాధికారతతోపాటు, నవభారత నిర్మాణం త్వరితగతిన సాకారం అవుతుందన్న ఆయన, ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములై నైపుణ్యాభివృద్ధి ఓ ప్రజాఉద్యమంగా రూపు దాల్చాల్సిన అవసర ఉందని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నతనం నుంచి తనకు దీపమ్మ తెలుసని, ఇంత మంచి కార్యక్రమాలతో స్వర్ణభారత్ ట్రస్ట్‌ని ఆదర్శంగా నిలుపుతున్న ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అరుదైన కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవటంతోపాటు, తమకు తెలిసిన వారికి కూడా సమాచారం ఇచ్చి, అందరూ వినియోగించుకునేలా చూడాలని పేర్కొన్నారు. చక్కని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్, భగవాన్ మహావీర్ వికలాంగ సహాయ సమితి నిర్వహణ బృందానికి అభినందనలు తెలియజేశారు.

# 100 కేజీల అక్రమ చేపలు పట్టివేత



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయంలో అక్రమంగా చేపలు పట్టి తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం ఎస్ఐ వి.సుబ్బారావు అదుపులో తీసుకున్నారు. చొక్కా రాంబాబు అనే వేతగాడు రెండు బాక్స్‌ల్లో 100 కేజీల చేపలను పట్టి వ్యాపారస్తుడైన ఎర్ర సుబ్బారావుకు అమ్మేందుకు వెళ్తున్నాడు. మత్స్యశాఖ ఏడీ శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు అప్రమత్తమైన సోమశిల ఎస్సై సుబ్బారావు ప్రాజెక్టు వద్ద మాటు వేసి చేపలను స్వాధీనం చేసుకున్నారు. అధికారి ఫిర్యాదు మేరకు పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై తెలిపారు. జలాశయంలో జులై 1వ తేదీ నుండి రెండు నెలల పాటు చేపల వేట నిషేధం. ఈ నిషేధం ఆగస్టు 30వ తేదీ వరకు కొనసాగనుంది. అయితే కొందరు వ్యాపారస్తులు ఎక్కువ మొత్తంలో కిరాయి ఆశ చూపి చేపలు వేట సాగింపజేసి ప్రభుత్వ నిషేధ ఆజ్ఞలను తుంగలో తొక్కుతున్నారు. అర్ధరాత్రిలో జలాశయంలో నుండి చేపలను బయటకి తరలించి ప్రత్యేక వాహనాల్లో రహస్యంగా తరలిస్తున్నారు. గతంలో అక్రమ మత్స్య వేటపై సూర్య కథనం ప్రచురించింది. స్పందించిన ఏడీ శ్రీనివాసులు జలాశయానికి విచ్చేసి వ్యాపారస్తులకు, జాలర్లకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసి ఉన్నారు. పట్టుపడితే కచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని, వారి లైసెన్సులు సైతం రద్దు చేస్తానని అన్నారు. ప్రస్తుతం పట్టపగలే ఈ తరహా లో చేపల పట్టుబడటం అధికారి ఈతరహాలో చర్యలు చేపడతారో చూద్దాం అన్న అభిప్రాయం సర్వత్ర రక్తం అవుతుంది.

# పెన్నానది తీరాన్ని అభివృద్ధి చేస్తాం

**మంత్రి నారాయణతో కలిసి నెల్లూరు బ్యారేజ్‌ను పరిశీలించిన మంత్రి ఆనం**



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పెన్నానదీ తీరాన్ని అభివృద్ధి చేసి సింహపురి వాసులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణతో కలసి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నగరంలోని తిక్కన పార్కు, నెల్లూరు బ్యారేజీ, పినాకిని పార్కు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతున్న నెల్లూరు నగర జనాభాకు తగ్గట్లుగా మరిన్ని పార్కులు అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు. నెల్లూరు బ్యారేజి నుండి పాత మున్సిపల్ కార్యాలయం వెనుక వైపుగా పొట్టేపాలెం రోడ్డు వరకు 5కి.మీ పొడవునా పెన్నా నదీతీరాన్ని అభివృద్ధి చేసి నగర ప్రజలకు సాయం సమయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన కన్సల్టెన్సీని త్వరలోనే నియమించి సాంకేతిక అంశాలతో కూడిన పూర్తి నివేదిక తెప్పిస్తామన్నారు. మున్సిపల్ వ్యవహారాల మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులకు మంజూరుకు కొరత ఉండదన్నారు. గతంలో పినాకిని పార్కులో బ్యాడ్మింటన్ కోర్టు, వాలీబాల్ కోర్టు, వ్యాయామశాలను అభివృద్ధి చేశామని, అవసరమైన చోట వాటికి రిపేర్లు చేయించి తిరిగి క్రీడాకారులు ఉపయోగించుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో మంత్రుల వెంట నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణ మోహన్, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో శుక్రవారం ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా రిమ్స్ హాస్పిటల్, కడప వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతమైంది. గ్రామానికి చెందిన యువత ఎంతో ఉత్సాహంగా, సామాజిక బాధ్యతతో రక్త దానం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రిమ్స్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. రక్తానికి ప్రత్యామ్నాయం ప్రపంచంలో ఇంతవరకు ఎక్కడా కనుగొనబడలేదని, రక్తదానం ద్వారా మాత్రమే రక్తాన్ని సేకరించి, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడగలమని అన్నారు. గ్రామానికి చెందిన 46 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చిటికెడు బురద మీద పడితేనో చారెడు చెత్త ఇంటి ముందు పడితేనో చికాకు పడే ప్రజలు పరిశుభ్రంగా ఉండాలంటే వీరు అపరిశుభ్రాన్ని తీయాల్సిందే స్వాతంత్ర్య దినోత్సవాన్ని అన్ని వర్గాల వారు ఒక వేడుకలా నిర్వహించుకోవాలన్న అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో అందరికంటే ముందుగా నిద్ర లేచి పరిసరాలను శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నా 15వ తేదీ దాటుతుంది ఇంకా మాకు జీతాలు రాలేదు గత 20 సంవత్సరాలుగా ఇదే కాంట్రాక్ట్ బేస్ మీదే పనిచేస్తున్నాము. పనిచేస్తూ చనిపోతే ఒక లక్ష రూపాయలు ఇచ్చే దిక్కు కూడా లేదు మమ్మల్ని పట్టించుకోమని ప్రజా ప్రభుత్వానికి తెలపండి అని వారు చెబుతుంటే ఎంతో బాధ కలిగింది. జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎప్పుడు పారిశుద్ధ కార్మికుల గురించి చాలా గొప్పగా చెప్తుంటారు. ప్రజా ప్రభుత్వ నిర్మాణంలో వీరికి కూడా ఒక మంచి స్థానాన్ని కల్పించి అవకాశాన్ని ప్రజా నాయకులు పరిశీలించవలసిందిగా సవినయంగా మనవి చేసుకుంటున్నాను ఎండకూ వానకూ రక్షణగా జనసేన గొడుగులను, కూరగాయలు బహుకరించారు.

## నల్ల బ్యాడ్జీలతో వైద్యుల నిరసన



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలోని వైద్యులు, వైద్య సిబ్బంది శుక్రవారం కోవూరు పల్లి ప్రభుత్వ వైద్యశాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరశన వ్యక్తం చేశారు. కలకత్తా లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ డ్యూటీలో ఉన్న లేడి జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలని సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కొంత సమయం మౌనం పాటించారు.

ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లపై ఇటువంటి ఘటనలు జరగటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కొవూరుపల్లి వైద్యాధికారులు డాక్టర్ జిహరిక, డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఫ్లోరోసిస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ని ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే కావ్య

## పేదల ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శుక్రవారంఅన్నా క్యాంటీన్ కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి పేదవానికి కూడు, గుడ్డ, నీడ అందించాలని దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు పున ప్రతిష్ట చేస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో 100 అన్నా క్యాంటీన్‌ను పునః ప్రారంభించామని తెలిపారు. అదేవిధంగా కావలిలో కూడా అన్న క్యాంటీన్ కావలి ఆర్డీఓ శీనా నాయక్‌తో కలిసిను ప్రారంభించారు. ప్రతి పేదవాడు మూడు పూటలా పట్టణంతో కడుపు నింపాలనే ఆలోచనతో ఈ క్యాంటీన్‌ను ప్రారంభించామని సెప్టెంబర్ 1 నాటికి మిగిలిన వాటిని పూర్తిచేసి మొత్తం 2003 అన్నా క్యాంటీన్లను శాశ్వతంగా కొనసాగిస్తారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరిన మొదటి రోజున రోజు చేసిన ఐదు సంతకాల్లో భాగంగా అన్న క్యాంటీలను ప్రారంభించామని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్నా క్యాంటీన్లను పేద వర్గాలు కార్మికులకు మూడు పూటల కేవలం 15 రూపాయలకే కడుపు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అక్షయపాత్రతో కలిసి మంచి రుచికరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని ప్రతిరోజు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాల్లో ఒకటైన అన్న క్యాంటీన్ జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేశారని పేదలకు ఐదు రూపాయలకే అల్పాహారం రుచికరమైన భోజనం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం కావలి డీఎస్పీ ఎం.వెంకటరమణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు కావలి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు అలాగే పట్టణ తెలుగుదేశం ఉపాధ్యక్షులు జ్యోతి బాబురావు, చవల రామకృష్ణ రెండో పట్టణ సీఐ కె.శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చుంచులూరులో వైభవంగా ఇంద్రాక్షి తిరునాళ్లు





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చుంచులూరు గ్రామంలో శుక్రవారం శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్ల కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీగణపతి హోమం, స్కంద హోమం, శ్రీ ఇంద్రాక్షి హోమం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సాముహిక వరలక్ష్మీ వ్రతం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులందరూ వరలక్ష్మి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరికలు తీర్చే కల్పవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు సమీపల గ్రామాలైన గంగపాలెం రాజుపాలెం పడమటి నాయుడు పల్లి కొత్తపల్లి పలు గ్రామాల ప్రజలు హాజరయ్యారు. గ్రామంలోని మహిళలందరూ సామూహిక పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని యువత దగ్గరుండి తిరునాళ్ల మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. దీంతో గ్రామంలో ఓ పండగ వాతావరణం నెలకొంది.

## మాట నిలుపుకున్న పూర్వ విద్యార్థి..

### పేద విద్యార్థి విద్యకు ఆర్థిక తోడ్పాటు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** పేద విద్యార్థిని విద్యకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తానని గతంలో మాట ఇచ్చిన పూర్వ విద్యార్థి ఆ మాటను నిలుపుకున్నాడు. వివరాల్లోకెళితే.. విడవలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1972-73వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి సోమవరపు జనార్దన్ రెడ్డి ఇటీవల పాఠశాలలో పర్యటించినప్పుడు ఆ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న మడపర్తి మోహనశ్రీ అనే విద్యార్థిని చూసి తనకు ఇంటర్ మీడియట్ వరకూ చదుకు అయ్యే ఖర్చుని ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చాడు. ఆ మాట ప్రకారంగా ప్రకారము ప్రస్తుతానికి 75000 రూపాయలు 5సం డిపాజిట్ చేసి ఆపాపకి పూర్వ విద్యార్థి స్నేహితుడైన శ్రీనివాసరెడ్డి ద్వారా ఆ పాపకు బాండును అందించడం జరిగింది. అలాగే ఆపాపకి అవసరం అయిన నోట్ బుక్స్ స్టేషనరీని కూడా ఇవ్వడం జరిగింది. దీంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్థిక సహాయాన్ని అందిచేసిన పూర్వ విద్యార్థి జనార్దన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రశంసాపత్రాన్ని అందుకున్న కావలి రూరల్ సీఐ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న కె.శ్రీనివాసరావుకు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వానికి తను చేసిన విశిష్ట సేవలను గుర్తించి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కావలి రూరల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కుల ధ్రువీకరణ పత్రాలపై విచారణ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని శ్రీకొలను గ్రామంలో గతంలో పొందిన కుల ధ్రువీకరణ పత్రాలపై ఆత్మకూరు ఆర్డీవో మధులత శుక్రవారం విచారణ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుమోటోగా శ్రీకొలను గ్రామంలో సుమారు 140 కుల ధ్రువీకరణ పత్రాలను విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పేట తహసిల్దార్ శ్రీరామకృష్ణ, ఆర్ఐ రవి కుమార్, వీఆర్వో సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పవన్ కళ్యాణ్ అభిమాని అంటే తెలియని పేదవాడు ఎవరు సహజంగా ఉండరు అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే కావలి ఏరియా వైద్యశాలలో సుమారు 300 రోజులకి పైగా పేద ప్రజల ఆకలిని తీర్చినటువంటి వ్యక్తి సిద్దు తను పవన్ కళ్యాణ్ అభిమానిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ కావలి పట్టణ ప్రజలకు సుపరిచితులయ్యారు. అలాగే శుక్రవారం సిద్దు జన్మదిన సందర్భంగా భారీగా యువతను రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరై తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి ప్రసాద్ సిద్దుకి మొదటగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అనంతరం సిద్దు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలు కాపాడ్డానికి సిద్దు బృందం చేస్తున్న ఈ రక్త దాన శిబిరానికి అభినందనలు తెలిపారు. రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణదానం చేయడం అని తెలిపి ప్రతి ఒక్క యువత కూడా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## వైద్యురాలి హత్యను నిరసిస్తూ ర్యాలీ

**కొండాపురం, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ఆర్జీ కార్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి ఆవరణలో ట్రైనీ వైద్యురాలి హత్యాచార ఘటనను ఖండిస్తూ శుక్రవారం కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నసీరుద్దీన్ వైద్య అధికారిని భవ్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు వైద్యులు ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డుల ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నసీరుద్దీన్ మాట్లాడుతూ.. విధులు నిర్వహిస్తున్న వైద్యులకు ఆసుపత్రిలోనే రక్షణ లేకపోవడం దారుణమన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలని, అత్యాచారం, హత్య కేసులో నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

## 19 వరకు పాఠశాల సముదాయ సమావేశాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎంఈఓ-1 మస్తాన్ వలి మండలంలోని ప్రైమరీ, సబ్జెక్టు పాఠశాల సముదాయ సమావేశాలు నేటి నుండి 19 వరకు జరుగుతయాని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు ప్రతి పాఠశాల నుండి 50 శాతం మంది ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని, 2023-24 విద్యా సంవత్సరంలో నిర్దేశించిన మేరకు ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు ఆయా స్కూల్ కాంప్లెక్స్‌లకు హాజరు కావాల్సన్నారు. ఏకోపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం అనంతరం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కావాల్సన్నారు. 17వ తేదీన జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలు గండిపాలెం, అప్పసముద్రం, కృష్ణంపల్లి, బిజింపల్లి 19తేదీ నగవర్నమెంట్ హైస్కూల్ ఉదయగిరి, జడ్పీహెచ్ఎస్ వీఆర్ నగర్, గడ్డంవారిపల్లి, ఎంపీపీ.ఎస్ జీసీ.పల్లి ప్రైమరీ కాంప్లెక్స్ సమావేశాలు జరుగునని తెలియజేశారు. అదేవిధంగా సబ్జెక్ట్ కాంప్లెక్స్ సమావేశాలు కూడా నిర్ణీత తేదీలలో నిర్ణీత పాఠశాలలో జరుగుతాయని తెలియజేశారు. ఈ సమావేశాలకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## మందుబాబుల ఆందోళన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద శుక్రవారం మందుబాబులు ఆందోళన చేపట్టారు. దుకాణాల్లో పనిచేసే సిబ్బంది బ్రాండెడ్ మద్యాన్ని బ్లాక్కు తరలిస్తూ చీపులి కర్స్ మాత్రమే తమకు విక్రయిస్తున్నారంటూ ఆరోపించారు. బీర్లు కూలింగ్ పెట్టకుండా అమ్మకాలు చేస్తున్నారని, చిల్లర విషయంతో సైతం సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో దుకాణాల్లో ఉండే సిబ్బందితో మందుబాబులు వాదనకు దిగి కొద్దిసేపు మూయించివేశారు.



# నూతన భోజనశాల ప్రారంభోత్సవం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** నూతన భోజనశాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చలపతిరావు, దాతలు గుబ్బ ప్రభాకర్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు నాగం చిన్న రసూల్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థుల అవసరాలు గుర్తించి దాతల సహకారంతో 2.50లక్షలతో నూతన భోజనశాల ప్రారంభించినందుకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. భోజన శాల నిర్మాణం కోసం కృషి చేసిన దాతలు గుబ్బ వెంకట రమణయ్య, గుబ్బ ప్రభాకర్‌ను, గుబ్బ నరసయ్య, గుబ్బ మల్లికార్జున, గాదంశెట్టి శ్రీనివాసులు, పాదర్తి వెంకట రామారావు, దర్శి రమేష్, కరమల్ల పూడి సుబ్బారావు, పునాటి రమణయ్య, గుబ్బ ప్రకాష్ రావు, షేక్ నిషార్ అహ్మద్, నాదెళ్ల రమేష్‌లను పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. గబ్బ ప్రభాకర్ వారి దంపతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఉన్నత శిఖరం ఆరోదించాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థి తదితరులు పాల్గొన్నారు.

# ముళ్ళపొదల మాటున మృతదేహం



▶ మర్రిపాడులో కలకలం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు సెంటర్ కు కూతవేటి దూరంలో బద్వేల్‌కు వెళ్లే రహదారిలో గుర్తు తెలియని మృతదేహం శుక్రవారం ముళ్ళ పొదల మాటున కనిపించింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మృతి చెందిన వ్యక్తి వికలాంగుడు. అది కూడా ప్లాస్టిక్ కాలు ధరించి ఉన్నాడు. రహదారిలో దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రయాణించే ప్రయాణి కులు కొంతమంది చూసి స్థానికులకు సమా చారం అందించడంతో వెంటనే విషయాన్ని పోలీసులకు విషయాన్ని చేరవేశారు. మృతి చెందిన ఆ వికలాంగుడు మరణించి రెండు రోజులు అయ్యి ఉంటుందని భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మృతదేహం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది హత్య, ఆత్మహత్య అనేది పలు సందేహాలకు దాడితీస్తోంది. ఏది ఏమైనప్పటికీ పోలీసులు మృతదేహమును శవపరీక్ష కొరకు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మర్రిపాడు సెంటర్ సమీపంలో ఈ మృతదేహం లభ్యం కావడంతో కలకలం రేపింది.

# అక్రమ మద్యం నిల్వ ఉంచిన వ్యక్తి అరెస్ట్

▶ 83 మద్యం బాటిల్స్ స్వాధీనం



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వరకవిపూడి పంచాయతీ, అనంతపురం గ్రామంలో గురువారం రాత్రి, పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేయగా ఈ క్రమంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న స్థానిక గ్రామస్తుడు మర్రి చంద్రశేఖర రావు అనే అతను ఇంట్లో తోటపల్లి గూడూరు ఎస్సై జంపానీ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సరుకును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో ఎపిక్ రిజర్వు క్లాసిక్ విస్కీ వైట్ హాల్, దర్ హౌస్ ఎక్స్‌ఓ బ్రాందీ ఎంఎల్-18బాటిళ్లు, హెచ్‌డి అల్ట్రా డీలక్స్ విస్కీ మ్యాన్షన్ హౌస్ ఎంఎల్-26బాటిళ్లు మొత్తం 83 మద్యం బాటిళ్లు వారు స్వాధీనం చేసుకోవడం అనంతపురం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. పోలీసుల చర్యను స్థానికులు స్వాగతిస్తున్నారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ జంపాని కుమార్ తెలియజేశారు.

## విశిష్ట సేవ పురస్కారంపై అభినందనలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండల పీహెచ్సీ పరిధిలో 108 వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్న నరసింహారెడ్డి విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. 18 సంవత్సరాలుగా వాహన డ్రైవర్‌గా పనిచేస్తూ విధుల పట్ల అప్రమత్తంగా ఉన్న తీరుపై అతనికి అవార్డు లభించింది. జిల్లా వైద్యశాఖ అధికారి పెంచలయ్య చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. విషయంపై మండల వైద్య, ఆరోగ్య సిబ్బంది అతనికి అభినందనలు తెలిపారు.

# రైతు సేవా కేంద్రల తనిఖీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో మండలం వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ ఉదయగిరి మండలంలోని రైతు సేవా కేంద్రలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చినటువంటి వివిధ పరికరాలు, కియోస్క్, కంప్యూటర్, టీవీ పనిచేస్తున్నాయ లేదా అని తనిఖీ చేయటం జరిగిందన్నారు. పని చేయనటువంటి వాటిని రిపేర్ చేయించుటకు జిల్లా అధికారులకు తెలియజేస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలో రైతులు వరి పొలాలలో నార్లు పోసుకున్నటువంటి రైతుల వద్దకు వెళ్లి వరి నారు నాటుకునే సమయం నందు కొనలను తుంచి నాటవలెను, అలాగే నాటు సమయంలో కాలిబాటలు ఏర్పాటు చేయటం, గట్లపై ఉన్నటువంటి కలుపు లేదా వివిధ గడ్డి జాతి మొక్కలను తీసివేసి గట్లను శుభ్ర పరచుకోవాలని వాటి ద్వారా వచ్చేటువంటి వ్యాధులను నివారించవచ్చని తెలియజేశారు. రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు.

## డాక్టర్ ను హత్య చేయడంపై నిరసన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** కలకత్తాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ట్రైనీ జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఎస్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మంజులమ్మ ఆధ్వర్యంలో సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం విధులు నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం శ్రమించే వైద్యులకు రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు.

## పోలయ్యది సహజ మరణమే..

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి గ్రామ క్వారీ సమీపంలో మృతిచెందిన మేకల పోలయ్యది సహజ మరణమేనని ఉదయగిరి పోలీసుల విచారణలో తేలిందని కావలి డీఎస్పీ ఎం.వెంకట రమణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీతారామపురం మండలం వేంపల్లితోక ఎస్టీ కాలనీకి చెందిన పోలయ్య భార్య, కుమారుడు, కోడలితో కలిసి శకునాలపల్లి సమీపంలో ఉన్న చేపల చెరువు వద్ద కాపలా ఉంటున్నారు. పోలయ్యకు కల్లు తాగే అలవాటు ఉండడంతో పాటు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. ఈనెల 5న కల్లు తాగేందుకు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదన్నారు. అప్పటి నుంచి అతని కోసం కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టినా ప్రయోజనం లేదన్నారు. గత రెండు రోజుల క్రితం పశువులు వెతికేందుకు వెళ్లిన స్థానికులు పోలయ్య మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేశారన్నారు. వారు పరిశీలించి మృతదేహం బాగా కుళ్లిపోయి తరలించేందుకు వీలులేకుండా ఉండడంతో కుటుంబ సభ్యులు అక్కడే కాల్చివేశారన్నారు. పోలీసుల విచారణలో సైతం పోలయ్య మృ తదేహాన్ని తామే కాల్చివేశామని, అతని మృతిపై ఏలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు అంగీకరిం చారన్నారు.

## పేట జనసేన పార్టీ అధ్యక్షుడుకు సన్మానం




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్పేట మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషాను జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ సన్మానించారు నెల్లూరులోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి కాంప్లెక్ట్ మేనేజ్మెంట్ హెడ్ జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు చేసిన వారికి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఏఎస్పేట మండల పార్టీ అధ్యక్షులు అక్బర్ బాషాను సత్కరించి పార్టీ క్రియాశీలక సభ్యత్వ ధ్రువీకరణ పత్రం అందజేశారు.

## డాక్టర్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కోల్‌కతాలోని ఆర్‌జీకేఆర్ మెడికల్ కళాశాలలో జూనియర్ డాక్టర్ను హత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శివ కల్యాన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాత సామాజిక కేంద్ర ఆవరణలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజారోగ్య విషయంలో నిత్యం శ్రమించే వైద్యులకు రక్షణ లేకపోవడం దురదృష్ట కరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శివకుమారి హెచ్ఈ వెంకటసుబ్బయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 158 అర్జీలు

**- స్వయంగా అర్జులు స్వీకరించిన కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**





**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో శుక్రవారం చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 158 సమస్యలు వచ్చాయి. స్వయంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు అర్జీలను స్వీకరించి అర్జీ దారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా అధికార యంత్రాంగం, నియోజకవర్గ మండల స్థాయి అధికారులు మొత్తం హాజరయ్యారు.నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అర్జీదారులు ఉదయమే మండల పరిషత్ కార్యాలయం చేరుకుని కలెక్టర్‌కు వినతులు ఇచ్చారు. ప్రతి వినతిని స్వయంగా కలెక్టరే విని పరిష్కారానికి ఆయా శాఖలకు పంపారు.రెవిన్యూకు - 88,మున్సిపల్ - 19, హౌసింగ్ కార్పొరేషన్ - 10, సివిల్ సప్లైస్ - 11, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ - 7,ఆర్.డబ్ల్యూ.ఎస్ - 5, పంచాయితి రాజ్ -3, వ్యవసాయం - 1,పోలీస్ -2, ఎండోమెంట్ -2,కడ -1, రూరల్ డెవలప్మెంట్ - 1,రిజిస్ట్రేషన్ స్టాంప్స్ -1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు - 1, సోషియల్ వెల్ఫేర్ -1, లేబర్ -1, రోడ్స్ అండ్ బిల్డింగ్ -1 మొత్తముగా 158 అర్జీలు వచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్.జిల్లా కలెక్టర్‌తో పాటు కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్, కుప్పం ఆర్డీఓ శ్రీనివాస్ రాజు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

**ప్రతి సమస్యను పరిష్కరిస్తాం కలెక్టర్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి న్యాయమైన సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

నియోజకవర్గంలోనీ ప్రజలు ప్రజలు ఏ సమస్య అయినా తమ దృష్టికి తెస్తే తప్పక విచారణ చేసి పరిష్కరిస్తామని చెప్పారు.వారం వారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

# త్రివర్ణ పతాకాన్ని అవమాన పరిచిన అపాచీ పరిశ్రమ జీఎం ముత్తు

**- కాళ్లకు షూ వేసుకొని జాతీయ జెండాను ఎగరవేసిన జిఎం ముత్తు**

**- కార్మికులు హెచ్చరించినప్పటికీ పట్టించుకోకుండా జెండాను ఎగరవేసిన జిఎం ముత్తు**

**తడ, మేజర్ న్యూస్:** తడ అపాచీ పరిశ్రమలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పరిశ్రమ జిఎం ముత్తు కాళ్లకు షూ వేసుకొని జాతీయ జెండా ఎగరవేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు వివరాల మేరకు స్వాతంత్రం దినోత్సవం వేడుకల్లో అపాచీ జిఎం కాళ్లకు షూ వేసుకొని జాతీయ జెండాను ఎగరవేశారని జాతీయ జెండాను ఎగరవేసేటప్పుడు షూ ఇవ్వాలని కొంతమంది గట్టిగా అరిచినప్పటికీ అతను పట్టించుకోకుండా జాతీయ జెండాను ఎగరవేశారని ఇది భారతదేశానికే అవమానమని ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరంగా ఉందని కార్మికులు ఆవేదన వ్యక్తం చెందారు. తడ పరిశ్రమలలో అతి పెద్దదైన అపాచీ పరిశ్రమ జిల్లాలో పేరు ప్రఖ్యాంతులుగాంచిన పరిశ్రమని అందులో స్వాతంత్రం దినోత్సవం రోజు జాతీయ జెండాను కట్టుదిట్టమైన చర్యలతో జెండాను ఎగరవేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా భారతీయ పౌరుడుగా ఉండి జాతీయ






జెండాను షూలు వేసుకొని జెండాను ఎగరవేయడం ఎంతవరకు సమంజసం అని వీటన్నిటిని పక్కనపెట్టి కంపెనీ జిఎం ముత్తు జెండాను ఎగరవేసే అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి విచారణ చేపట్టి అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. స్వాతంత్రం దినోత్సవం రోజున అమరవీరులను స్మరించుకుంటూ వారి చేసిన గొప్పతనాలను కార్మికులు వివరించాలి తప్ప అలా చేయకుండా కంపెనీ అభివృద్ధి ఎక్కడెక్కడ కంపెనీలు పెడుతున్నాము అనే వాటిపై ప్రసంగించారని అందుకు అక్కడకు విచ్చేసిన కొంతమంది పత్రిక విలేకరులు ప్రశ్నించగా తల చాటు వేసుకుని పరిశ్రమంలోకి వెళ్లారని ఇలాంటి వ్యక్తి ఇంత పెద్ద పరిశ్రమకు జిఎం ఎలా అయ్యారని కార్మికులు వాపోయారు. భారతదేశంలో ఉన్న పరిశ్రమలలో ఎక్కడైనా ఇకమీదట ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఉందని ఇలాంటి ఘటనలపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు.

# పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

**- టీడీపీ ఇన్చార్జ్ చల్ల రామచంద్ర రెడ్డి**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ ను ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది అందులో భాగంగా పట్టణంలోని మదనపల్లి రోడ్డు పంచాయతీరాజ్ కార్యాల యం ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ తో కలిసి టిడిపి ఇంచార్జ రామచంద్రారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్న నిరుపేదలకు అన్నం పెట్టడం కోసమే ఎన్డీఏ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగింద న్నారు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణతో రుచికరమైన భోజనం నిత్యం అందిస్తామన్నారు అన్న క్యాంటీన్లను ఐదు సంవత్సరాలు కొనసాగించడం కోసం ప్రజల విరాళాలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరడం జరిగిందన్నారు పేదలకు అన్నం పెట్టాలన్న ఆకాంక్ష ఉన్న ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం సహకారాలు అందించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి ఇంచార్జ్ వెంకటరమణ రాజు టిడిపి సీనియర్ నాయకులు సీవీ రెడ్డి రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, గంగాధర్, సమీపతి యాదవ్, శ్రీనివాసులు, గాజుల రమణ, రామయ్య, చిన్న మోహన్ నాయుడు,పెద్దమోహన్నాయుడు జనసేననాయకులు పగడాలరమణ, విరూపాక్షి ,హరినాయక్ ,బాలాజీ నాయక్ ,బొడ్డు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడ్డ రోడ్లకు మోక్షం లభించేనా!

**- కూటమి ప్రభుత్వంపై కోటి ఆశలు .. చెరువును తలపిస్తున్న గ్రామీణ రహదారులు**

**- 4720 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతుకు.. సీఎం డిప్యూటీ సీఎం గ్రీన్ సిగ్నల్**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వానొస్తే గ్రామీణ రోడ్ల దుస్థితి దారుణంగా మారిపోతున్నాయి. ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోకుండా రోడ్లు చిద్ర మైపోతున్నాయి. వానొస్తే ఆ రోడ్లలో వర్షపు నీరు నిలిచిపోయి వాహన శోధకుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. వర్షపు నీరు నిల్వ కారణంగా అటువైపు వెళ్లే వాహన శోధకులకు రోడ్ల దుస్థితి తెలియకుండా కింద పైన పడి లేచి వెళ్తుంటారు. గత ప్రభుత్వంలో రోడ్లు ను బాగు చేయించాలని జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్లపై పడుకుని నిరసనను తెలియజేసినప్పటికీ ప్రభుత్వములో చలనం లేకుండా పోయింది. దీని కారణంగా రోడ్లు మరింత దుస్థితికి చేరుకున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టడంతో గ్రామీణ రోడ్లకు మహార్దశ లభిస్తుందని పలువురికి ఆశలు రేకెత్తించాయి. దీనికి తోడు ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ ఆర్థిక సంవత్సరంలో 4721 కిలోమీటర్ల రోడ్ల మరమ్మత్తు నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు చెప్పడంతో కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగుపడే పరిస్థితి ఉందని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఈ రోడ్లకు మోక్షం లభించేనా...



మండలంలోని వెదురు కుప్పం నుండి చంద్రగిరి వెళ్లే మార్గం పలుచోట్ల అధ్వానంగా తయారై రాకపోకల సమయంలో వాహన చోదకులు లు పడరాని పాట్లు పడుతున్నారు. మండల పరిధిలోని మొండి వెంగనపల్లి, బలిజి మొండి వెంగనపల్లి, కమ్మ కండ్రిగ, బ్రాహ్మణపల్లి రోడ్ల మార్గం చిద్రంగా తయారైంది. బ్రాహ్మణపల్లి నుండి కురివి కుప్పం వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో అటువైపు వాహనాల్లో వెళ్లేవారు తిరిగి వస్తారన్న గ్యారెంటీతో వెళుతుండటం గమనార్హం. నల్ల వెంకన్న పల్లి క్రాస్ నుండి కలిమిచేను వెళ్లే మార్గం, నల్ల వెంకన్న పల్లి నుండి చింతలకుంట వెళ్లే మార్గం, జక్కిదొన క్రాస్ నుండి మొ రవా వెళ్లే వైపు రోడ్డు, దేవర గుడిపల్లి క్రాస్ నుండి ఆడారెడ్డిపల్లి వెళ్లే రహదారి, రెడ్డిపల్లి క్రాస్ నుండి జాండ్లపేట వైపు వెళ్లే రోడ్డు అద్వానంగా తయారై బాట సారులు తోపాటు వాహన శోధకులు ఇబ్బందులు పడుతున్నారు. వెదురు కుప్పం నుండి చిత్తూరు రోడ్డు వర్షం వస్తే చెరువును తలపిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. దేవళం పేట ఇండియన్ బ్యాంక్ సమీపంలో రోడ్డు అద్వానంగా తయారై వర్షపు నీటితో కుంటలాగా తయారైంది. ఈ రహదారి లో రోజుకు వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఇప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని పలువురు ఆవేదనలను వెల్లబుస్తున్నారు.



**కూటమి ప్రభుత్వంతోనే కోటి ఆశలు:**

గత ప్రభుత్వంలో అధ్వానంగా అయిన రోడ్లను పట్టించుకోకపోవడంతో కూటమి ప్రభుత్వం రోడ్లపై ప్రత్యేక దృష్టిని సారించి రోడ్లను బాగు చేయిస్తుందని ప్రభుత్వంపై కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

# నిరంతరం అన్న క్యాంటీన్లు కొనసాగిస్తాం..

- రూ.15కే పేదలకి మూడు పూటలా నాణ్యమైన భోజనం
- రాష్ట్రంలో మొత్తం 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం
- గత వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు మూసేసి నిరుపేదల కడుపుకొట్టింది
- ఎంతో మంది దాతలు ముందుకొస్తున్నారు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నాం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నిరుపేదలకి రూ.15లకే మూడు పూటలా కడుపు నిండా నాణ్యమైన భోజనం పెట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను నిరంతరం కొనసాగిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరం చేపల మార్కెట్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి ఆయన అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ముందుగా మంత్రి నారాయణకి స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిరుపేదలకి స్వయంగా మంత్రి నారాయణే టిఫిన్ వడ్డించి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. నారాయణ సార్ చాలా బాగుంది సార్...అని చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ నేతలు, నిరుపేదలతో కలిసి ఆయన కూడా అల్పాహార విందు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. నిన్న మధ్యాహ్నం సీఎం నారా చంద్రబాబునాయుడు గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించారన్నారు. ఈరోజు ఉదయం 7.30 గంటలకే రాష్ట్రంలో 99 క్యాంటీన్లు, మంత్రులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించాలని ఆదేశించాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు.. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 99 అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. 2014 -19 టీడీపీ ప్రభుత్వంలో 203 క్యాంటీన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 183 క్యాంటీన్లు అప్పుడే ప్రారంభించామని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసి నిరుపేదల కడుపుకొట్టిందని మండిపడ్డారు. కేవలం రూ.5లకే ప్రతీ పేదవాడు చక్కగా నాణ్యమైన ఆహారాన్ని తింటున్నాడన్నారు. భారతదేశంలో కూడా ఇలాంటి అన్న క్యాంటీన్లు లేవన్నారు. రోజుకి రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్నారన్నారు. అలాంటి క్యాంటీన్లను మూసేయడం దారుణమన్నారు. అలాగే పేదలకు అవసరమైన ప్రదేశాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా మటన్, చేపలు, కూరగాయల మార్కెట్లకు అధికంగా నిరుపేదలు ఉదయమే వచ్చేస్తారన్న ఉద్దేశంతో.. వారందరూ రూ.5లకే కడుపు నిండా భోజనం తినాలనే టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తీసుకువచ్చిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో వాగ్దానం చేశారని, ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారన్నారు. వంద రోజుల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని, అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మిగిలినవి సెప్టెంబర్ నెల ఆఖరిలోగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రూరల్ నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నిన్ననే సీఎం చెప్పారన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం కొందరు దాతలు ముందుకు వస్తున్నారన్నారు. అందులో శ్రీనివాసరావు అనే దాత రూ.కోటి రూపాయలు ఇచ్చారన్నారు. అలాగే ముఖ్యమంత్రి సతీమణి కూడా కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నిన్న గుడివాడలో అన్న క్యాంటీన్ దగ్గర మరో రూ.58 లక్షలు విరాళాలను దాతలు అందచేశారన్నారు. ఈ విధంగా కార్పస్ ఫండ్ డెవలప్ చేసి...అన్న క్యాంటీన్లను పర్మినెంట్‌గా ఉంచాలని సీఎం చెప్పారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏదైతే మెనూ ఉందో.. ఇప్పుడు కూడా అదే మెనూను కంటీన్యూ చేస్తున్నామన్నారు. అదే ధరలు ఏం పెంచడం లేదన్నారు. స్వచ్ఛంధ సంస్థ అయిన అక్షయపాత్ర వాళ్లకి ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు 90 రూపాయలు ఖర్చు చేస్తున్నామని, కానీ తమ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం 15 రూపాయలకే మూడు పూటలా అందిస్తున్నామన్నారు. మిగతా రూ.75లు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

## ఆదిలక్ష్మి అమ్మవారికి అబిషేకం, పల్లకి సేవ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు రెండవ శ్రావణ శుక్రవారం సందర్బంగా శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారికి అబిషేకం మరియు పల్లకి వైబవంగా జరిగాయి. అమ్మవారి అబిషేకం, పల్లకి సేవలకు ఉభయ కర్తలుగ దేవరపాలెం వాస్తవ్యులు వేమిరెడ్డి సురేంద్రరెడ్డి గారి కుటుంబ సభ్యులు వ్యవహరించగా పై పూజా కార్యక్రమాలలో అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణపట్నం రోడ్డును కమ్మేసిన కర్ర తుమ్మ చెట్లు



### భయాందోళన వ్యక్తం చేస్తున్న వాహన దారులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గోపాలపురం-కృష్ణపట్నం రోడ్డు మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా ఉంది. దీనికి ప్రధాన కారణం రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగివున్న కర్ర తుమ్మ చెట్లు. సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ఈ చెట్లు రోడ్డుపైకి వచ్చి ఉన్నాయి. దీంతో వాహన చోదకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ ప్రయాణం అగమ్య గోచరంగా ఉంది. ప్రతినిత్యం ఈ రోడ్డు మార్గంలో స్కూల్ బస్సులు, గ్రామస్తులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఆర్టీసీ బస్సులు, పరిశ్రమల వాహనాలు, మంచినీరు సరఫరా చేసే ట్యాంకర్లు, రాకపోకలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఏ క్షణాన ప్రమాదాలు జరుగుతాయో, ఎవరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోతాయో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి ఉంది. రాత్రి సమయంలో రోడ్డు మార్గం కనిపించడం లేదు. ప్రతిరోజు ప్రభుత్వ శాఖల అధికారులు కూడా ఈ రోడ్డు మార్గంలోనే గ్రామ సచివాలయంకు విధులకు హాజరు కావాలి. అయినా కూడా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ సమస్యపై అధికారులు దృష్టి పెట్టాలని గ్రామస్తులు అంటున్నారు. రోడ్డుకు రెండు వైపులా పెరిగివున్న కర్ర తుమ్మ చెట్లను వెంటనే ప్రభుత్వ అధికారులు తొలగించాలని కృష్ణపట్నం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సిద్దేశ్వర ఆలయంలో వరలక్ష్మీ వ్రత మహోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రాచీన కాలం నాటి దేవదాయ ధర్మాదాయ శాఖ కృష్ణపట్నం కామాక్షి దేవి సమేత మనుమ సిద్దేశ్వర స్వామి ఆలయం నందు శుక్రవారం ఆ శాఖ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రత మహోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళా భక్తులే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ నేపథ్యంలో మహిళలు భక్తిశ్రద్ధ ఆచరించారు. అమ్మవారి వ్రత మహోత్సవం పూజ మందిరాన్ని ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించారు. ఆలయ అర్చకులు నగేష్ బాబు శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం యొక్క విశిష్టత, సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఆచారాలు, పూజ వల్ల కలిగే ఫలితాలు తదితర విషయాల గురించి క్లుప్తంగా వివరించారు. పూజ అనంతరం సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళతాళాలు మంగళ వాయిద్యాలు, బాణాసంచా పేలుస్తూ గ్రామ ఉత్సవాన్ని జరిపించారు. గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యంగా కాయ కర్పూరం సమర్పణ చేసి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రూరల్ మండల ఎంపీడీఓగా వి.శైలేంద్ర కుమార్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తున్న వి.శైలేంద్ర కుమార్‌ని అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అధికారిగా నియమింపబడ్డారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

